జోగింపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు

## వాలీబాల్ కిట్ అందజేసిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగింపేట డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర వాలీబాల్ కిట్ అందజేశారు. ఆదివారం గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థులతో సమావేశమై వాలీబాల్ కిట్ అందజేశారు. వారితో పాటు కాసేపు వాలీబాల్, హ్యాండ్ బాలు, క్రికెట్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. అలాగే విద్యార్థుల ఆట తీరును గమనించారు. పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. గురుకులంలో పరుపులు పాడై నిద్రకు ఇబ్బందికరంగా ఉందని విద్యార్థులు విన్నవించడంతో స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పరుపులు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. మీలో ఒకటిగా ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే చెప్పగా విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. జోగింపేట గురుకుల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పనకు పాటుపడతానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో విద్యార్థులను అన్ని విధాల ప్రోత్సహించడంతో పాటు వారికి కావలసిన క్రీడాసామాగ్రి అందిస్తానని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి అధ్యాపకులు కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## వంతెనల నిర్మాణం చేపట్టాలని డిమాండ్

గిరిజన సమాఖ్య విజ్ఞప్తి

విశాలాంధ్ర-సీలేరు: జీకేవీధి మండలం దారకొండ, దుప్పులవాడ పంచాయతీల్లో గత ఏడాది ఈ ప్రాంతంలో సంభవించిన భారీ తుపాన్ ప్రభావానికి కొట్టుకుపోయిన గంగవరం, అగ్రహారం వంతెనలను తక్షణమే నిర్మాణం చేపట్టాలని గిరిజన సమాఖ్య మండల అధ్యక్షులు నాగేశ్వరరావు కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది సెప్టెంబర్ 8న ఈ ప్రాంతంలో సంభవించిన పెనుతుపాన్ ప్రభావానికి గంగవరం, అగ్రహారం, వంతెనలలు కొట్టుకుపోయి దాదాపు 10 నెలల కావస్తున్నా తాత్కాలిక చర్యలు చేపట్టారని, అయితే ఈ ప్రాంతంలో ప్రస్తుతం వర్షాల సీజన్ ప్రారంభం కావడంతో ఈ వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయని, దీంతో గతంలో వంతెన లేని సమయాల్లో ఈ ప్రాంత గిరిజనులు రాకపోకలకు ఎన్ని కష్టాలు పడేవారో ఇప్పుడు అదే కష్టాలు పడుతున్నా రన్నారు. గ్రామాల్లో గర్భిణీలు, అత్యవసర రోగులను ఆసుపత్రికి తరలించాలన్నా వంతెన లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, అలాగే ప్రస్తుతం గ్రామాల్లో మంజూరైన ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామగ్రి కూడా వంతెన లేక గ్రామాలకు చేరడం లేదని, అలాగే నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన్నా లేదా ఇక్కడ నుంచి ఒడిశా గ్రామాలకు వెళ్లాలన్నా గంగవరం అగ్రహారం వంతెన నిర్మాణాలు చేపట్టకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికార్లు స్పందించి గంగవరం, అగ్రహారం వంతెన నిర్మాణం త్వరితగతిన చేపట్టి ఈ ప్రాంత గిరిజనుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

### అనాలోచిత అధికారులను వదిలించుకోండి

మంత్రి నారా లోకేష్‌కు పిఆర్టీయు హితవు

విశాలాంధ్ర-బెలగాం: విద్యాశాఖ అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల మీరు మాట పడాల్సి వస్తుందని పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాలేటి తవిటినాయుడు, కాగాన విజయ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు హితవు పలికారు. ఆర్థిక శాఖ అనుమతి తీసుకోకుండా ఉపాధ్యాయ పోస్టు లను కొన్ని పాఠశాలలకు మంజూరు చేయకుండా బదిలీలు చేయడం వల్లే జీతాలకు సమస్య వచ్చిందని సూర్యనారాయణ తెలిపారు. ఇప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు ఎప్పటిలోగా పొజిషన్ ఐడీలు ఉపాధ్యాయులకు కేటాయించి జీతాలు చేయగలరో వివరంగా తెలపలేకపోతున్నారని, రెండు నెలలుగా ఉపాధ్యాయులకు జీతాలు లేకపోతే కుటుంబ జీవన పరిస్థితిని ఎలా ముందుకు నెట్టుకు రాగలరని ప్రభుత్వాన్ని సూర్యనారాయణ ప్రశ్నించారు. ముందుగా మంచిగా ఆలోచించకుండా హడావిడిగా బదిలీలు చేయడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని విద్యాశాఖ మంత్రిని ఉపాధ్యాయులు నిందించడం జరుగుతుందని సూర్యనారాయణ వాపోయారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇకనైనా తన అధికారుల విధానాలను గుర్తించి దూరం పెట్టాలని కోరుతున్నామన్నారు. ఏరి కోరి ఎంచుకున్న శాఖకు మీ అధికారుల వలన మీరు నష్టపోవద్దని ఆ దిశగా ఆలోచన చేయండని కోరుతున్నామని సూర్యనారాయణ తెలిపారు.

### సీపీఐ మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: సిపిఐ పార్టీ శాఖ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని లీడికి వలస గ్రామంలో ఈ శాఖ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి మన్మధరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరిస్తూ గిరిజన ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై ప్రసంగించారు. గిరిజన హక్కులను కాలరాచేందుకు కేంద్రంలో మోడీ సర్కారు కార్పొరేట్ వ్యవస్థకు పెద్దపీట వేస్తుందని, వీటన్నింటిని పోరాట మార్గంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం అధ్యక్ష ,కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఇందులో అధ్యక్షులుగా మరి సీతారామ్ ఎన్నుకోగా కార్యదర్శిగా తాడంగి మాధవ, సహాయ కార్యదర్శిగా పీడిక చిన్నప్ప దొర పార్టీ ఎన్నుకున్నారు.

### గురుకుల విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతానగరం: జోగమ్మపేట డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదివారం ఆటవిడుపుగా క్రికెట్ ఆడారు. క్రీడలు ఎంతో అవసరమని, ప్రతీవిద్యార్థి చదువుతో పాటు క్రీడలలో రాణించాలని తెలిపారు.

### ఎమ్మెల్యే విజయ్ చంద్రను కలిసిన కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్

విశాలాంధ్ర-పార్వతీపురం: వేతనాలు పెంచాలని, ఆశావర్కర్లుగా గుర్తిం చాలని, యూనిఫామ్ దుస్తులు అందించాలని కోరుతూ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కు కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ వినతిపత్రం సమర్పించారు. ఆదివారం ఉదయం టిడిపి పార్టీ కార్యక్రమంలో ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలనువిన్నవించారు. ఆశ వర్కర్లవలే తాము కూడా అనేక ప్రభుత్వ సేవల్లో పాల్గొంటున్నామని, అయినా చాలీచాలని వేతనాలు మాత్రమే ఇస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ వినతని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

### ఎయిమ్ ఫర్ క్షేత్రాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట ఎయిమ్ ఫర్ క్షేత్రాల యంలో గ్రీన్ బెల్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. దీనితోపాటు విద్యార్థులకు అల్పాహారాన్ని గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు రమణమూర్తి ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో గ్రీన్ బెల్ట్ సభ్యులు రామినాయుడు,కిరణ్ కుమార్, యోగ టీచర్లు సన్యాసినాయుడు, నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఇక నుండి ఇక్కడ ఉండే విద్యార్థులకు ప్రతి ఆదివారం చదువుచెప్తూ ఆటపాటలతో ఆనందంగా గడుపుతామని గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు రమణమూర్తి తెలిపారు.కార్యక్రమంలో వారితోపాటు పుల్లెల శ్రీనివాసరావు, రాజా కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ డాక్టర్ సి హెచ్ రవి, క్షేత్రాలయ ఇన్చార్జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### 'పార్టీ ఆదేశాలమేరకు పనిచేద్దాం'

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలంలో మక్కువ జనసేన పార్టీ చప్ప రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మక్కువలో. గ్రామ గ్రామ స్థాయి సైనికుల గుర్తి కమిటీ సమావేశం. ఏర్పాటు చేశారు. గతంలో మక్కువ వర్గ పోరగా పనిచేస్తున్న జన సైనికులు ఇప్పుడు ఒకటగా కలిసికట్టుగా ఉన్నామని ఎటువంటి విభేదం లేవని సాలూరు నియోజవర్గం సమన్వయకర్త గేదెల రిషి వర్ధన్ అందరమూ ఒకటిగా పని చేయుటకు సిద్ధమయ్యే ఉన్నామని. సమావేశంలో చప్ప రమేష్ తెలిపారు.. అలాగే మక్కువ మండలంలో జనసైనికులు .ఇక నుంచి పార్టీ ఆదేశాల మేరకు మక్కువ మండల. సైనికులు అందరు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోకుప్ప తవిటి రాజు చింతాడచంటి విశ్వేశ్వరరావు సంతోష్ కుమార్.నాగరాజు రాజు అనీల్ అచ్యుత్ రావు. తదితరులు పాల్గొన్నారు.

### ఇంజనీరింగ్ కళాశాల భవనాలు పరిశీలించిన ఎడ్యుకేషన్ చైర్మన్, రాష్ట్ర విప్..

విశాలాంధ్ర-కురుపాం: కురుపాంలో నిర్మాణం జరుగుతున్న జెఎన్టియు గిరిజన ఇంజనీరింగ్ కళాశాల పనులను రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషన్ చైర్మన్ రాజశేఖర్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ 26వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయావని త్వరతగతిగా పనులు పూర్తి అయ్యేలా చర్యలు పట్టి గిరిజన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించటం జరిగిందని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఏపీ స్టేట్ ఎడ్యుకేషన్ చైర్మన్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించి నివేదికను అందజేయాలని సూచించగా ఆయన వచ్చి కళాశాల నిర్మాణ పనులు పరిశీలించి నిర్మాణ పనుల యొక్క పూర్తి వివరాలు ప్రస్తుతం ఎంత శాతం పనులు జరిగాయో నిధులు ఎంత విడుదల య్యాయోవవి ఇంకా ఎంత అవసరమో తదితర వివరాలను సంబంధింత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా సమాచారం తెలుసుకున్నారని ఈ నివేదికను ముఖ్యమంత్రికి అందజే యడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.వి కొండయ్య,టీడీపీ నాయకులు పోలూరు శ్రీనివాసరావు, సువ్వాన గోవింద, ఇంజనీరింగ్ అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### 32 రకాల 25 కిలోల నవధాన్యాల సాగుతో పొగాకు పంట ప్రయోగం

విశాలాంధ్ర-పాచిపెంట: నవధాన్యాలు ఎన్ని ఎక్కువగా రకాలు వేస్తే అంత ఎక్కువగా నేల సారవంతం అవుతుందని 30 నుండి 40 రకాల విత్తనాలు ఒక ఎకరానికి 25 కిలోలకు పైగా వేసుకుంటే కలుపు మొలకెత్తదని అంతేకాకుండా అనేక రకాల పంటల విత్తన వేరు వ్యవస్థలు నేలలో ఉండడం వలన పలు రకాల సూక్ష్మజీవులు వేరు వ్యవస్థ చుట్టూ చేరి జీవ ద్రవ్యాన్ని ఏర్పరచి పంటలకు కావలసిన అన్ని పోషకాలను అందిస్తుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. తాడూరు గ్రామంలో సి అర్ పి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో రైతు యాసర్ల ఈశ్వరరావు మూడు ఎకరాల క్షేత్రంలో బోను లోకేష్ అనే రైతు రెండు ఎకరాల క్షేత్రంలో నవధాన్యాల సాగు తర్వాత పొగాకు పంట వేసుకుంటే వచ్చే ఫలితాలను అంచనా వేయటానికి 32 రకాల విత్తనాలు ఎకరానికి 25 కిలోలు చొప్పున చల్లించే ప్రయోగంలో పాల్గొన్నారు. ఈ నవధాన్యాలను 45 రోజుల తర్వాత కలియదున్ని పొగాకు పంట వేసుకుంటే ఆకు నాణ్యత పెరిగే అంశం చీడపీడలు తట్టుకునే అంశం ఉపయోగకర కీటకాలు పెరిగే అంశం నేలలో సేంద్రియ పదార్థం పెరిగే అంశం వంటి వాటిని పరిశీలించడం జరుగుతుంది .ఈ విధానాలను కమర్షియల్ పంటలైన మొక్కజొన్న పత్తి అరటి కంద వంటి పంటలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. ఆవులు ఉన్న రైతులు 40 రోజులు తర్వాత ఈ నవధాన్యాలలో విడిచిపెడితే ఆ పశు గ్రాసం తినడం వలన పాలు శాతం మరియు వెన్న శాతం పెరగడమే కాకుండా పశువులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరే అవకాశం ఉందని రైతులు గ్రహించాలని కోరారు.

### విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలం లోని అరమ పంచాయతీ పూల్ గుడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యసాయి సేవాట్రస్ట్ ప్రతి నిధి సత్యనారాయణ చేతులమీదుగా విద్యార్థులకు శనివారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరుతోచ్చేందుకు కృషిచేయాలని చెప్పారు. పంపిణీ చేసిన నోట్‌బుక్స్ ను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీను పాల్గొన్నారు.

### మొక్కలు పెంచుదాం.. ప్రాణవాయువును పంచుదాం

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రకృతిని కాపాడుతూ, ప్రాణవాయువును అం దించే మొక్కలను పెంచడమే లక్ష్యం గా స్వర్ణాంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం దని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల పెంపకం వలన ప్రాణికోటికి ప్రాణవాయువు లభిస్తుందన్నారు. అదేక్రమంలో పర్యావరణం పరిరక్షించ బడుతుందని, సకాలంలో పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు పండడమే గాక మొక్కలు ఉన ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, వంతల బుజ్జిబాబు, గ్రామ సచివాలయం సిబ్బంది , ఎంజిఎన్ఆర్ఇ జిఎస్ వీఆర్పీలు పాల్గొన్నారు.

### చాపరాయి జలవిహారీలో పర్యటకుల సందడి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: ప్రపంచంలో పేరుగాంచిన ప్రముఖ పర్యటక కేంద్రమైన చాపరాయి జలవిహారి లో ఆదివారం పర్యాటకులు సందడి చేశారు. మండల కేంద్రానికి అనుకొని ఉన్న చాపరాయి జలవిహారిలో ఆదివారం సెలవు రోజు కావడంతో పర్యటకులు వారి వారి కుటుంబ సభ్యులతో అందాల ఆంధ్ర ఊటీ గా పేరుగాంచిన అరకులోయలో సందర్శించి చాపరాయి జలవిహారిని తిలకించేందుకు వచ్చిన పర్యటకులు వారి వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి తిరుగు ప్రయాణం చేశారు.

### పొత్తూరు కొండలరావుకు అరాగడపల్లి గ్రామస్తుల సత్కారం



విశాలాంధ్ర-జీకే వీధి: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పొత్తూరు కొండలరావు కు తన స్వగృహం నందు వంచుల పంచాయితీ అరగడపల్లి గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అరడ చిన్నబ్బాయి, విఆర్పి బూడిద వెంకటరావు, మత్రి కాంతారావు,లోత గంగరాజు, వండలం కృష్ణ, వండలం చంటిబాబు, బూడిద చిన్నబ్బాయి, జనసేన నాయకులు మధు కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### శబరి నది నుండి కొట్టుకొచ్చిన మృతదేహం

విశాలాంధ్ర-కూనవరం. కూనవరం శబరినది బ్రిడ్జి వద్దకు సోమవారం ఓ గుర్తు తెలియని శవం కొట్టుకొచ్చింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కూనవరం పోలీసులు శవాన్ని బయటకు తీసి పంచనామ నిర్వహించారు. మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 60 సంవత్సరాలు మధ్యలో ఉండవచ్చని, దేహం పాక్షికంగా పాడైపోయిందని, ఎత్తు సుమారు 5 అడుగుల 5 అంగుళాలు ఉందని పోలీసులు తెలిపారు. కూనవరం ఎస్సై శ్రీనివాస్ గుర్తుతెలియని మృతదేహం గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### ఎమ్మెల్యే శిరీష దేవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చింతూరు: రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చింతూరు నాయకులు కొండరెడ్ల గ్రామమైన ఎర్రగొండపాకల గ్రామ ప్రజలతో కలిసి కేక్ కటింగ్ చేసి, ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం పేద కుటుంబాలకు దుప్పట్లు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి చింతూరు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేని నరసింహారావు పొదిలి రామారావు యూనిట్ ఇన్చార్జెస్ ముత్యాల శ్రీరామ్ శీలం తమ్మయ్య బూత్ ఇంచార్జ్ పల్లాల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి పై అనుమానిత ప్రాంతాల్లో డ్రోన్లతో తనిఖీ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో ఆదివారం డ్రోన్ ద్వారా తనిఖీ చేసినట్లు స్థానిక ఎస్ఐ పాపి నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి పంట ఎవరైనా పండించిన చట్టరీత్యా నేరమని, గంజాయి పండించిన వారిపై చట్టరీత్యా జైలు పాలవుతారని చెప్పారు. గంజాయి పండించి విలువైన బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని చెప్పారు. గంజాయి వద్దు వ్యవసాయమే ముద్దని ఎస్ఐ పాపి నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 18 నెలలుగా క్లాప్ మిత్రలకు అందని జీతాలు

అధికారులు జీతాల మంజూరుకు చొరవ చూపట్లేదని ఆవేదన చెందుతున్న క్లాప్ మిత్రాలు

విశాలాంధ్ర-జీకే వీధి: పొట్ట కూటి కోసం కోటి తిప్పలు పెద్దలు ఊరికే అనలేదు కదా! గూడెం కొత్త వీధి మండల పరిధిలోని పలు పంచాయతీ లలో పనిచేస్తున్న క్లాప్ మిత్రులకు 18 నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆర్ వి నగర్,జీ.కే వీధి,రింతాడ, దామనపల్లి లక్కవరపేట పంచాయతీలకు చెందిన క్లాప్ మిత్రాలు ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయితీలలో పారిశుద్ధ్యంలోపిస్తే సహించలేని పంచాయతీ మండల స్థాయి అధికారులు మా కుటుంబ పోషణ పై మేము ఎదుర్కొంటున్న ఈ 18 నెలల ఇబ్బందులు వారికి గుర్తు రావట్లేదని జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవట్లేదని తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

### అడ్డదిడ్డమైన పార్కింగ్ తో అంబులెన్స్ లకు తప్పని అవస్థలు

నియంత్రించడంలో విఫలమవుతున్న అధికారులు



విశాలాంధ్ర-చింతపల్లి: స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద ఏరియా ఆసుపత్రి సమీపంలో వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండడంతో ప్రాణాలు రక్షించే అంబులెన్స్ లకు కూడా అవస్థలు తప్పడం లేదని స్థానికులు అంటున్నారు. చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోనే ఆర్టీసీ బస్సులు ఆగుతుండడం, అదే చోట ప్రైవేటు వాహన దారులు తమ ఇష్టారీతిన వాహనాలను నిలుపుదల చేస్తుండడంతో అంబులెన్స్ లకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం రద్దీగా ఉండే పాత బస్టాండ్ వద్ద ఆసుపత్రి గేటు సమీపంలో వాహనాలను ప్రధాన రహదారిపై అడ్డంగా పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందని ప్రయాణికులతో పాటు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రి పరిసరాల్లో రోజూ జరిగే ఈ రద్దీ కారణంగా అంబులెన్స్‌లు సకాలంలో రోగులను ఆసుపత్రికి చేర్చడంలో జాప్యం జరుగుతోంది. ఆసుపత్రి సమీపంలో ఉన్న దుకాణాల వద్ద కొనుగోలు చేసేందుకు వచ్చే వారు తమ వాహనాలను రహదారిపైనే పార్కింగ్ చేయడం వల్ల రహదారి మరింత ఇరుకుగా మారి అత్యవసర వైద్య సేవలు అందించే అంబులెన్స్‌లు గమ్యస్థానానికి చేరుకోవ డంలో తీవ్ర అడ్డంకులు ఎదురవుతున్నా యని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్య ఉదయం, సాయంత్రం వేళల్లో మరింత తీవ్రంగా ఉంటోంది. "అంబులెన్స్‌లు సకాలంలో ఆసుపత్రికి చేరుకోలేకపోతున్నాయి. రోడ్డు మీద వాహనాలు అడ్డంగా ఉండటం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది. సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు పార్కింగ్ నియమాలను కఠినంగా అమలు చేయడం, రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించడం వంటి చర్యలు అవసరమని ఈ సందర్భంగా గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంతో పాటు అంబులెన్స్‌లకు అడ్డంకులు లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కానీ పక్షంలో రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం లేకపోలేదని ఈ ప్రాంత ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### బాలికలు స్వీయ రక్షణ పాటించాలి....

ఏఐఎస్ఎఫ్, ఏఐటియుసి నాయకులు

విశాలాంధ్ర-సాలూరు: బాలికలకు స్వీయ రక్షణ నైపుణ్యాలు ఎంతో అవసరమని ఏఐటియుసి నాయకులు ఎపి శ్రామిక మహిళా ఉమ్మడిజిల్లా కన్వీనర్ బలగరాధ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ లు అన్నారు. ఆదివారం పట్టణంలో గిరిజన బాలికల వసతిగృహం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ విద్యార్థినులపై జరుగుతున్న దాడులను సమర్ధ వంతంగా తిప్పికొంటేందుకు వీలుగా బాలికలు స్వీయరక్షణ పద్ధతులను పాటించాలన్నారు. స్వీయ రక్షణ బాలికలకు ఎంతో అవసరమన్నారు. శారీరకంగా మరియు మానసికంగా బలంగా ఉంచడమే కాకుండా ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉంచుతుందన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తో పాటు పెద్దవాళ్ళతో ఎలా మెలగాలి అనే అంశాలపై వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమాజ పరిస్థితులు గమ నిస్తూ సెల్‌ఫోన్ లకు దూరంగా ఉంటూ భవిష్యత్ ను అందంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. రవికుమార్ మాట్లాడుతూ వసతిగృహం లో ఎటువంటి సమస్యల ఉన్న తమకి తెలియజే యాలని విద్యార్థినులను కోరారు.విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో వార్డెన్ నిర్మలా కుమారి, ఏఐఎస్ఎఫ్ సాలూరు మండల నాయకులు హరి,సునీల్ పాల్గొన్నారు.

### సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం...

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ పంచాయతీలో ఆదివారం నాడు బూత్ నెంబర్ 81, ఎగువ తాడికొండ గ్రామంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి, ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అద్దాకుల నరేష్, బూత్ ఇంచార్జిలు త్రినాథ్, వేణు, నాయకులు జయంత్, శ్రీహరి, శివ, చంటి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### గతంలో కేసు నమోదైన గుర్తుతెలియని మృతదేహాల ఆచూకీ తెలపండి

- ప్రజలకు పోలీసుల సూచన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండలం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుర్తుతెలియని మృతదేహాలు గతంలో గుర్తించినట్లు, కేసు నమోదు అయినట్లు విఆర్ పురం ఎస్సై సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. (1) పైన ఫొటోలో ఉన్న గుర్తుతెలియని మగవ్యక్తి సుమారు 45 సంవత్సరాల వయసు, ఎత్తు సుమారు 5.6 అంగుళాలు కలిగి ఉండి సున్నం వారి గూడెం గ్రామం పొలంలో, వి.ఆర్ పురం మండలం వరదలకు కొట్టుకొని వచ్చి చనిపోయి ఉన్నాడు. దీని పై వి. ఆర్.పురం పోలీసు స్టేషన్లో 38 /2020, యు /ఎస్ 174 సి.ఆర్ పిసి (గుర్తు తెలియని మృతదేహం) 02.08.2020 2 దర్యాప్తు చేస్తున్నారు. పై పోటో(1)లో ఉన్న మగవ్యక్తి. (2)పైన ఫొటోలో ఉన్న గుర్తుతెలియని మగవ్యక్తి సుమారు 60 సంవత్సరాల వయసు, ఎత్తు సుమారు 5.2 అంగుళాలు కలిగి ఉండి బూరుగువాడ గ్రామం చివారు, వి. ఆర్ పురం మండలం అటవీ ప్రాంతం లో చనిపోయినాడు. దీని పై వి. ఆర్ పురం పోలీస్‌స్టేషన్ 28/2023, యు /ఎస్ 174 సి.ఆర్ పిసి(గుర్తు తెలియని మృతదేహం) కేసు 18.04.2023 న నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పై పోటో (2)లో ఉన్న మగవ్యక్తి. (3)పైన ఫొటోలో ఉన్న గుర్తుతెలియని మగవ్యక్తి సుమారు 50 నుంచి 60 సంవత్సరాల వయసు, ఎత్తు 5.2 అంగుళాలు కలిగి ఉండి రామవరం గ్రామం చివారు, వి. ఆర్ పురం మండలం అటవీ ప్రాంతం లో చనిపోయినాడు. దీని పై వి. ఆర్ పురం పోలీస్‌స్టేషన్ 09/2024, యు /ఎస్ 174 సి.ఆర్ పిసి(గుర్తు తెలియని మృతదేహం) గా కేసు 06.03.2024 న నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పై పోటో (3)లో ఉన్న మగవ్యక్తి (4)పైన ఫొటోలో ఉన్న గుర్తుతెలియని మగవ్యక్తి సుమారు 30నుంచి 35 సంవత్సరాల వయసు, ఎత్తు 169 సెంటీమీటర్లు కలిగి ఉండి కల్తునూరు గ్రామం వి. ఆర్ పురం మండలం గోదావరి నది లో చనిపోయినాడు. దీని పై వి. ఆర్ పురం పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 01/2023, యు /ఎస్ 174 సి.ఆర్ పిసి(గుర్తు తెలియని మృతదేహం) 02.01.2023 నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పై పోటో(4)లో ఉన్న మగవ్యక్తి ఈ వివరాలు ప్రకారం తెలిసిన వ్యక్తులు లేదా ఎవరైనా వారి సంబంధిత కుటుంబ సభ్యుల వివరాలు తెలిసిన యెడల విఆర్ పురం పోలీస్ స్టేషన్ కు ఫోన్ ద్వారా లేదా నేరుగా వచ్చి తెలియపరచ వచ్చునని ఆయన ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
పేజి: 2
సోమవారం 21, జూలై 2025

## భూ సమస్యల పరిష్కారం, ధృవీకరణ పత్రాల జారీ జాప్యం కాకుండా చూడండి

### ఎంపీపీ అనూష దేవి, జడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ పుష్పలత

**విశాలాంధ్ర-చింతపల్లి:** మండలంలో భూ సమస్యల పరిష్కారం, ధృవీకరణ పత్రాల జారీలో సమర్ధ వంతంగా సేవలు అందించాలని, ఆ సమస్యల పరిష్కారంలో జాప్యం కాకుండా చూడాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాధారణ బదిలీలలో భాగంగా చింతపల్లి తహశీల్దార్ గా నూతనంగా నియమితులై, బాధ్యతలు స్వీకరించిన ఆనందరావు ను తన కార్యాలయంలో శనివారం వారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారానికి, ధ్రువీకరణ పత్రాల జారీ తదితర సేవల్లో వేగం పుంజుకునేందుకు కృషి చేయాలని సూచించారు. అదే క్రమంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు రెవెన్యూ సిబ్బంది గ్రామ స్థాయిలో ప్రత్యక్షంగా పనిచేయ వలసిన అవసరం ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి తగిన విధంగా స్పందించి సమర్థవంతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని, ప్రతీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసుకుని ముందుకు సాగాలని ఈ సందర్భంగా తహసిల్దార్ ఆనందరావు ను కోరారు.

## ప్రతి కార్యకర్తకు అండగా వైసీపీ

**విశాలాంధ్ర-వీఆర్ పురం:** మండలంలోని చినమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు అధ్యక్షతన చింతరేవుపల్లి గ్రామంలో రెండు పంచాయతీలు రామవరం, చినమ్మట్టపల్లి వైయస్సార్ సిపి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ సి రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియా దాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఎవరు బయపడరని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, రాబోవు రోజులు వైస్సార్సీపీ వే నని పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు మేలు, న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.. పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడు ల పనిచెయ్యాలని వారు కోరారు. కూటమి నాయకులు ఎన్నికల ముందు ప్రజలకు కళ్ళ బొల్లి మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలి వైసీపీ నాయకులను విమర్శలు చేయటమే పనిగా పెట్టుకున్నారని వారన్నారు... వ్యక్తి గత విమర్శలు చెయ్యటం సరికాదని మీరు చేసిన అభివృద్ధి ఏమిటి అని మా ఎంఎల్సి అనంతబాబు , మాజీ ఎమ్మెల్యే. ఎన్ ధనలక్ష్మి అడిగితె చేసిన అభివృద్ధి ఏమి లేక సమాధానం చెప్పలేక వ్యక్తి గత విమర్శలు చేస్తున్నారని ఇది మీకు తగునా అని వారన్నారు..విలీన మండల లో మొదటి ప్రాధాన్యత లో 32గ్రామాలను పోలవరం ముంపులో చేర్చిన మాట వాస్తవం కాదా...ఆ రోజులలో నే సర్వేలు చేసిన మాట వాస్తవమ్ కాదా...మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే మేము ప్రయారిటీగ్రామాలుగా గుర్తించిన గ్రామాలకు పోలవరం నష్టం పరిహారం ఇచ్చి అప్పుడు మాట్లాడండి... అని వారన్నారు మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ 2,200 కోట్లు పోలవరం నిర్వసితులకు కేంద్రం ఇచ్చింది అని మీరే అన్నారు మరి నిర్వసితులకు ఎక్కడిచ్చారు... అని వారన్నారు. మీరు ఇచ్చిన హామీలప్రకారం నిరుద్యోగ భృతి ఎగొట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ ది.,50ఏళ్లకే వృధాప్య పింఛన్ అని చెప్పి మోసం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ది., రైతులకు భరోసా ఎగొట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ ది., వాలంటీర్ లకు నెలకు 10000వేలు అన్నారు. ఇవ్వక పోగా వున్నా ఉద్యోగం పీకేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ది.నేటికీ కొత్త రేషన్ కార్డు, ఒక్కటికూడా ఇవ్వని ఘనత తెలుగుదేశం పార్టీ ది.ఉచిత బస్సు ఏది, మహిళకు ఉచిత సిలిండర్ లు ఏవి, 18సంవత్సరాలు నిండిన మహిళలు కు నెలకు 1500ఏవి ఇవన్నీ చేయక పొగ హామీలు అమలు చెయ్యమని అడిగిన మా నాయకుల మీద విమర్శలు చెయ్యటం విడ్డురం గా ఉందని వారన్నారు...ఇక నైనా విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే విదంగా నిర్వసితులను ఆదుకునే విదంగా మీ కూటమి ప్రభుత్వం ముందుకు వెళితే మంచిదని హితావు పలికారు... ఈ కార్యక్రమం లో నాయకులు ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కల బాలకృష్ణ (బాలు) గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ముత్యాల మురళి, మాజీ మండల కన్వీనర్ పొడియం గోపాలరావు,మహిళల మండల అధ్యక్షురాలు రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, రాజుపేట సర్పంచ్ వద్దాణపు శారదా, మండల నాయకులు పిసా అధ్యక్షులు కోటం జయరాజు, మాడి ముత్యాలరావు, రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము, కోట్ల శ్రీను, నాయకులు కార్యకర్తలు చీమల కాంతారావు, మోడెమ్ నరేష్, మాచర్ల వెంగలరావ్, వద్దాణపు రాజారావు, బంధం రాజు, గూటలా ముత్యాల రావు, రేఖపల్లి ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు, గుటల నవీన్,తెల్లం తమ్మయ్య, పెట్టా రాజు, రేఖపల్లి మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరావు, సారయ్య, ముత్యాల సాయి, ముత్యాల రాంబాబు, నాగు, సిద్ధు,బంధం నాగేశ్వరావు, రమేష్, చింతరేవు పల్లి, రాజుపేట, రేఖపల్లి, వెంకం పాలెం, తుష్టివారిగూడెం, వడ్డీగూడెం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలి

### ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ పుష్పలత

**విశాలాంధ్ర-చింతపల్లి:** ప్లాస్టిక్ ను నియంత్రించి పర్యావరణాన్ని పరిరక్షిం చేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత లు అన్నారు. స్థానిక ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులతో కలసి మన పంతం...ప్లాస్టిక్ అంతం, ప్లాస్టిక్ వినియోగించకు.. ప్రాణాల మీదకు తెచ్చుకోకు అనే నినాదాలతో నినదించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ కూడలి లో స్వర్ణాంధ్ర... స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ ను వినియోగించడం వలన పర్యావరణానికి గాక ప్రతి వ్యక్తికి తీరని నష్టం జరిగే అవకాశం లేకపోలేదన్నారు. ఇటువంటి వాటిని దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, వైకాపా, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, పాల్గొన్నారు.

## కొయ్యూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా కాకూరు చంద్రరావు

### ప్రధాన కార్యదర్శిగా తోట దొరబాబు



**విశాలాంధ్ర-కొయ్యూరు:** తెలుగుదేశం పార్టీ కొయ్యూరు మండల అధ్యక్షుడిగా కాకూరు చంద్ర రావు, ప్రధాన కార్యదర్శిగా తోట దొరబాబులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇదే పాడేరు నియోజకవర్గం ఇంచార్జి ఈశ్వరి తెలిపారు ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని మండలంలో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అందే విధంగా చూస్తామని తెలిపారు. పార్టీలో వ్యక్తిగత విభేదాలు వంటివి రాకుండా అందరిని ఒకే తాటిపైకి తీసుకొచ్చి పార్టీ పునర్నిర్మాణానికి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తమపై ఎంతో నమ్మకంతో మండలంలో అత్యంత కీలకమైన మండల పార్టీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పదవులకు ఎంపిక చేసిన పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే పార్టీఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరికి రాష్ట్ర మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే మండలంలో నాయకత్వం అంత తమకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

### సిఐ కన్నపరాజు

**విశాలాంధ్ర -కూనవరం:** వాహనదారులు హెల్మెట్ ధరించాలని లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు సూచించారు. ఆదివారం జగ్గవరం క్రాస్ రోడ్ దగ్గర, కూనవరం పోలీస్ స్టేషన్ దగ్గర వాహన తనిఖీలు చేపట్టారు. లైసెన్స్ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. తాగి వాహనాలు నడపరాదని, అలాంటి కేసుల్లో శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. మహిళల వ్యక్తిగత రక్షణ కోసం శక్తి మొబైల్ యాప్ ను మహిళలు విద్యార్థినులు ఇన్స్టాల్ చేసుకుని ఉండాలని వారి వ్యక్తిగత భద్రతకు ప్రమాదం ఉందని తెలిపిన వెంటనే ఆ యాప్ ద్వారా పోలీస్ యంత్రాంగం అలర్ట్ అవుతుందని తక్షణ సహాయం అందుతుందని అన్నారు. కొందరు మహిళల ఫోన్లో యాప్ ఇన్స్టాల్ చేసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు ట్రైనీ ఎస్సై జి. దివ్య ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండలరావు మాస్టారు సేవలు మరువలేనివి

### జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**విశాలాంధ్ర-చింతపల్లి:** సల్లంగి కొండలరావు మాస్టారు సేవలు మరువలేనివని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని లంబసింగి ఆశ్రమ పాఠశాలలో వసతి గృహ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన సల్లంగి కొండలరావు నివాసానికి వెళ్లి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కొండలరావు మాస్టారు విద్యార్థులకు అందించిన సేవలు మర్చిపోలేనివని ఒక తండ్రి స్థానంలో బాధ్యతలు నెరవేర్చి వృత్తికి వన్నెతెచ్చారన్నారు. అనేకమంది విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి జీవితంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడేందుకు కృషి చేశారన్నారు. అలాగే అంబేద్కర్, గౌతమ బుద్ధుని ఆశయాల కోసం ప్రజల్లో చైతన్యం నింపుతూ ఉండడం ఎంతో గర్వకారణమన్నారు. ఉద్యోగరీత్యా ఉద్యోగ విరమణ చేసినప్పటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల, గిరిజన హక్కుల పట్ల ప్రజలకు ఎప్పుడు చై తన్యం కల్పించాలని, గిరిజన హక్కుల పట్ల ప్రజలను చైతన్య పరిచే ఆలోచన ఉండటం ఎంతో గొప్ప విషయం అని కొనియాడారు. ఉద్యోగ విరమణ చేసిన కొండలరావు మాస్టారు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దారిల సర్పంచ్ పాండురంగ స్వామి, ఠాగూర్ వెంకటరమణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మాజీ ఎంపీపీ ఉమా మహేష్, జిసిసి చింతపల్లి డివిజనల్ అధికారి బుక్కా వెంకటేష్, మేనేజర్ సుగునాదం, పాడి రామారావు, మురళి ,మహేష్, శ్రీదేవి పాల్గొన్నారు.

## జిల్లాలో సుపరిపాలన కాదు ... 'అవినీతి పాలన' సాగుతోంది : కాంగ్రెస్ ఆరోపణ

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:** జిల్లాలో సుపరిపాలన జరగడంలేదని అవినీతి పాలన సాగుతోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం ఈ సందర్భంగా సాలూరు పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జిలు గేదెల రామకృష్ణ బత్తిని మోహనరావు జిల్లా ఓబీసీ చైర్మన్ వంగల దాలినాయుడులు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి, విద్యా, వైద్యం, అంగన్వాడి, రేషన్ డీలర్లు తదితర నియామకాలపై వచ్చిన ఆరోపణలపై సమాధానం చెప్పాలన్నారు. జిల్లాలో సుపరిపాలన చుట్టూ ఆరోపణలు రావడం బాధాకరమని, కూటమి పాలకులు ఉద్యోగాలు తొలగించడం వాటిని అమ్ముకోవటం చేస్తున్నారని అని పలు పత్రి కలు కథనాలు ప్రచురించడం ఇంకా బాధాకరమని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభమైనప్పటి నుండి జిల్లాలో పాలనాపరమైన వ్యవహారాలపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఉద్యోగాలు తొలగింపు, కొత్త వారి నియామకం, బదిలీలు తదితర వాటిపై పలువురు కూటమి నాయకులపై ఆరోపణలు రావటం బాధాకరమన్నారు. గత కొద్ది రోజులుగా సాలూరు మండలం కరాసువలస కేజీబీవీ స్పెషలాఫీసర్ ప్రశాంతితో పాటు వంట పని వారి సస్పెన్షన్ల వ్యవహారంలో సాక్షాత్తు జిల్లా మంత్రి, మంత్రి అనుచరులు, జిల్లా కలెక్టర్ తదితరుల వ్యవహార శైలిని ఆరోపిస్తూ పలు పత్రికలు కథనాలు వెల్లడిస్తున్నాయన్నారు.జిల్లా ఏర్పడినప్పటి నుండి ఉపాధి, వెలుగు, మధ్యాహ్న భోజనం, పాఠశాలల్లో చిరు ఉద్యోగుల తొలగింపుతో పాటు వాటి నియామకాల పట్ల పలువురు నేతలు ఆరోపణలు ఎదుర్కోవటాన్ని పత్రికలు గగ్గోలు పెడుతున్నాయన్నారు. అంతేకాకుండా విద్య, వైద్యం, రేషన్ డీలర్లు, అంగన్వాడీ తదితర నియామకాల పట్ల అవినీతి ఆరోపణలు రావటం జిల్లాలో అవినీతి పాలన జరుగుతోందనటానికి నిదర్శనం అన్నారు. ఉద్యోగుల సాధారణ బదిలీలకు, ఇటీవల జరిగిన గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలకు పాలకులు సిఫార్సు లేఖలు ఇవ్వటం, ఫోన్లు చేయటం సిగ్గుచేటు అన్నారు. అంతేకాకుండా వారి పి.ఏ. ల మంటూ పలువురు పలువురు వ్యక్తులు అధికారులకు ఫోన్లు చేయటం విచారకరమన్నారు. ముఖ్యంగా పాలకులు చెప్పు చేతల్లో జిల్లా అధికారులు తప్పు చేయటం బాధాకరమన్నారు. నాయకులు మాటలకు వత్తాసు పలికి ఉద్యో గులను తొలగిస్తున్న అధికారులపై దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి నియామకం పట్ల కూడా ఆరోపణలు వచ్చాయన్నారు.ముఖ్యంగా కరాసువలస కేజీబీవీ వ్యవహారంపై ప్రభుత్వం కమిటీ వేసి దర్యాప్తు నిర్వహించాలన్నారు.కంచే చేను మేసినట్లు సుపరిపాలన అందించాల్సిన మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఆరోపణలు ఎదుర్కోవటం అత్యంత విచారకరమన్నారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**విశాలాంధ్ర-జియ్యమ్మ వలస:** మండలంలోని పెదమేరంగి గ్రామంలో రామ మందిరం వద్ద ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీకొట్టింది ఈ ఘటనలో బైక్ పై వెళు న్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయ్యాయి కాగా చినమేరంగి పోలీస్ స్టేషన్ పి అనిష్ ఇచ్చిన కథనం ప్రకారం,,,,, మండలంలో చినమేరంగి గ్రామానికి చెందిన సిద్ధాంతం రామారావు సిద్ధాంతం . వెంకటేశులు ఇద్దరు పెదమేరంగి కోడలు నుండి చినమేరంగి వైపు ఏపీ 31 ఏ ఎల్ 48 41 నెంబర్ గల హీరో హెూండా బైక్ పై వెళుతున్నారు అయితే పార్వతీపురం వైపు వెళ్తున్న ఏపీ 29 జెడ్ 2441 నెంబర్ గల ఆర్టీసీ బస్సు పెద మేరంగి రామాలయం వద్ద ఏ విధమైన హారను కూడా కొట్టకుండా రావడంతో వారిని ఢీ కొట్టింది.ఈ ఘటనలో బైక్ పై వెళ్తున్న వారి ఇరువురికి గాయాలయ్యాయి. ప్రధమ చికిత్స నిమిత్తం చినమేరంగి సిహెచ్ సీ కి తరలించిన అనంతరం అక్కడినుండి మెరుగైన చికిత్స నిమిత్తం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చినమేర%ీ%గి ఎస్సై పి. అనీష్ పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బ్రిడ్జి పై నుండి అదుపుతప్పి బోల్తా పడ్డ లారీ

**విశాలాంధ్ర-జికె వీధి :** గూడెం కొత్త వీధి మండలం వేరే వేరే చోట్లలో అదుపుతప్పి బెంజ్ టిప్పర్ లారీలు బోల్తా పడిన ఘటనలో చిన్న చిన్న గాయాలతో డ్రైవర్లు బయటపడ్డారు. సపర్ల ఘాటీలో బెంజి టిప్పర్ లారీ బోల్తాపడింది. అలాగే రింతాడ పంచాయతీ దుచ్చరిపాలెం బ్రిడ్జి వద్ద భారత్ బెంజ్ లారీ అదుపుతప్పి లోయలోకి దూసుకుపోయింది. బ్రిడ్జిపై బురద నీరు పేర్కొకపోవడంతో వాహనం వేగంగా రావడంతో బ్రిడ్జిపై అటు ఇటు జారుకుంటూ పాత బ్రిడ్జి వైపు రెండు పల్టీలు కొట్టి 30 మీటర్ల కిందకు దూసుకుపోయి పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్లు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు.

## గుండెపోటుతో పోలీస్ గార్డు మృతి

**విశాలాంధ్ర-కొమరాడ:** రాత్రి సమయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా గుండెల్లో నొప్పి రావడంతో పోలీసు గార్డు కుప్పకూలిపోయిన ఘటన స్థానిక పోలీస్ స్టేషన్లో చోటు చేసుకుంది పోలీస్‌స్టేషన్ సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం కొమరాడ పోలీస్ స్టేషన్లో గార్డుగా విధులు నిర్వహిస్తున్న జె.గణప్రసాద్ శనివారం రాత్రి గుండుపోటుతో మృతి చెందినట్లు తెలిపారు వివరాల్లోకి వెళితే గుమ్మ లక్ష్మీపురానికి చెందిన జన్ని గణప్రసాద్ 2004 ఏడాదికి చెందిన సివిల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఆర్ కానిస్టేబుల్ నుంచి గార్డ్ గా కొమరాడ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగే శనివారం రాత్రి సమయానికి విధులకు హాజరైన ఘనప్రసాద్ రాత్రి డ్యూటీ సమయంలో ఒక్కసారిగా గుండులో నొప్పి వచ్చి కింద కుప్ప కోల్పోయాడు. విషయాన్ని గమనించిన తోటి పోలీస్ సిబ్బంది 108 వాహనానికి సమాచారం ఇచ్చి పార్వతీపురం తరలిస్తుండుగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ఇతనుకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్టు ఒక కుమారుడు డిప్లమా చదువుతున్నాడని రెండో కుమారుడు కుమారుడు 9వ తరగతి చదువుతున్నట్లు సిబ్బంది తెలిపారు. గార్డ్ గణ పసాద్ మృతి పట్ల స్థానిక ఎస్సై కే నీలకంఠ సిబ్బంది ఉన్నత పోలీసు అధికారులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జోరందుకున్న 'సుపరిపాలన'

**విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం:** పార్వతీ పురం నియోజక వర్గంలో సుపరిపాలన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసి లక్ష్యాలను నెరవేర్చాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపుమేరకు మూడు మండలాల్లో, పురపాలక సంఘంలో నాయకులు కార్యకర్తలు దీనిపై దృష్టి సారించి రోజువారీ లక్ష్యాలను చేసేందుకు కృషి చేస్తున్నారు. పార్వతీపురం మండలంలో కార్యక్రమం అన్ని గ్రామాల్లో నాయకులు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బోను దేవిచంద్రమౌళి, గొరజాన చంద్రమౌళిలు తెలిపారు. ఏడాది పాలనలో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలచేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను ఇంటింటికీ తెలియజేస్తున్నట్లు తెలిపారు. సీతానగరం మండలంలో కూడాసుపరిపాలన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాలు చురుగ్గా జరుగుతున్నాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ,కార్యదర్శులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల నాయుడులు తెలిపారు.

## పార్టీ ఆదేశాల మేర... కలిసి పనిచేద్దాం

**విశాలాంధ్ర-మక్కువ :** మన్యం జిల్లా మక్కువ మండలంలో మక్కువ జనసేన పార్టీ చప్ప రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మక్కువలో. గ్రామ గ్రామస్థాయి సైనికుల గూర్చి కమిటీసమావేశం. ఏర్పాటు చేశారు గతంలో మక్కువ వర్గ పోరగా పనిచేస్తున్న జన సైనికులు ఇప్పుడు ఒకటగా కలిసికట్టుగా ఉన్నామని ఎటువంటి విభేదం లేవని సాలూరు నియోజవర్గం సమన్వయకర్త గేదెల రిషి వర్దన్ అందరమూ ఒకటిగా పని చేయుటకు సిద్ధమయ్యే ఉన్నామని. ఈ సమావేశంలో చప్ప రమేష్ తెలిపారు.. అలాగే మక్కువ మండలంలో జనసైనికులు .ఇక నుంచి పార్టీ ఆదేశాల మేరకు మక్కువ మండల. సైనికులు అందరు కూడా సిద్ధంగా ఉన్నామనితెలిపారుఈకార్యక్రమంలోకుప్ప తవిటి రాజు చింతాడచంటి విశ్వేశ్వరరావు సంతోష్ కుమార్.నాగరాజు రాజు అనీల్ అచ్యుత్ రావు. గంగరాజు బాలకృష్ణ సుబ్బారావు అనీలు అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

**విశాలాంధ్ర-కూనవరం:** రంప చోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి పుట్టినరోజు సందర్భం గా ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కోతులగుట్ట ప్రభు త్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గడేసుల రంజిత్ కుమార్, గడ్డిపాటి ప్రసాద్, కుక్కిరేణి ఆదినారాయణ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## పొలిటికల్ జేఏసీకి సిపిఎం దూరం

### సిపిఎం మండల కార్యదర్శి ధనుంజయ్

**విశాలాంధ్ర-చింతపల్లి:** పొలిటికల్ జేఏసీ కి సిపిఎం పార్టీ దూరంగా ఉంటుందని ఆ పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనంజ య్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 13 వ చింతపల్లి మండల పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసినట్టు వివిధ దినపత్రికల్లో వచ్చిన కథనాలలో సిపిఎం కూడా పొలిటికల్ జేఏసీ లో ఉన్నట్టు వచ్చిన కథనానికి స్పందించిన ఆయన పొలిటికల్ జేఏసీ ఏర్పాటుకు అసలు అవకాశమే ఉండదని ఎద్దేవా చేశారు. ప్రతి రాజకీయ పార్టీకి ఒక విధానం ఉంటుందని, సిద్ధాంతాల్లోనూ వ్యత్యాసాలు ఉంటాయని, అలాంటప్పుడు పొలిటికల్ జేఏసీలో ఏకాభిప్రాయం ఎలా ఏర్పడుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ కమిటీ లక్ష్యం గిరిజనుల రాజ్యాంగ హక్కులు, భౌగోళిక హక్కులు, జీవన ప్రమాణాల పరిరక్షణకై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పడం హాస్యాస్ప దంగా ఉందన్నారు. ఇక్కడున్న బిజెపి, టిడిపి, జనసేన అధికార పార్టీలు వాళ్ళ అధిష్టానం పై ఒత్తిడి తీసుకురాగలరా అన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. ఏజెన్సీ లో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వంలో ఉన్న పార్టీలు ఆలోచిస్తూనే ఉన్నాయా? ఒకటి బై 70 చట్టానికి తూట్లు పొడుస్తూ ఆక్రమణలు జరుగుతుంటే అదే ప్రభుత్వం సహకరించడం లేదా, ఇది వాస్తవం కాదా అని ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలియదా? అన్నారు. కొన్ని పార్టీలు ప్రజల అంతర్గత మైన , సామరస్యక పూర్వకమైన కుల మతాల పట్ల భిన్నమైన ఎత్తుగడలతో పనిచేస్తున్నాయనీ, అటువంటి పార్టీలు ఏవో మన అందరికీ తెలిసిన విషయమేనన్నారు. సిద్ధాంతాలకు భిన్నంగా రాజకీయ పార్టీలు ఎలా ఏకమవుతాయన్నారు. ప్రస్తుతం దేశంలో సిపిఎం పార్టీకి ప్రధాన శత్రువు బిజెపి కి అదే తీరులో కాంగ్రెస్ కు బిజెపికి విధానాల పట్ల, సిద్ధాంతాల పట్ల చాలా వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. అగ్రనాయకత్వం ఆ దిశగానే ముందుకు పోతున్న పరిస్థితి ఉందన్నారు. పాలిస్తున్న పార్టీలు అమలు చేసే విధానాల్లో ప్రజలకు అన్యాయం చేస్తుంటే కిందిస్థాయిలో అవే పార్టీలతో మిగతా పార్టీలు కలిసి రాజకీయ జేఏసీ ఏర్పాటు ఎలా సాధ్యపడుతుందన్నారు. ఒకవేళ గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం, చట్టాల అమలు కోసం రాజకీయ జేఏసీ ఏర్పాటు చేసుకున్నాం అనేదే కారణమైతే అభివృద్ధి జరగకుండా, చట్టాలు అమలు చేయకుండా నిర్వీర్యం చేసే దిశలో గిరిజనులను మోసం చేసేది ఎవరు? పాలక పార్టీలే కదా అని ప్రశ్నించారు .మరి ఆ పాలక పార్టీలు అధికారికంగా పై నుంచి మార్పు జరగకపోతే కింది స్థాయిలో ఉన్న కమిటీలు ఆ పార్టీలో ఉండే రాజకీయ నాయకులు, అధికారంలో ఉన్న తమ పార్టీల వైఖరిలను ఎదిరించి పోరాడగలిగే సత్తా ఉన్నదా? అని ప్రశ్నించారు. మొన్న జరిగిన రాజకీయ జేఏసీ ఏర్పాటులో అధికారపక్షం ప్రతిపక్షాలు కూడా అధికార పక్షాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు కారణమవుతున్నాయి, ప్రతిపక్షాలు సమస్యలు పరిష్కారం చేయాలని పోరాడుతున్నాయి. మరి రాజకీయ జేఏసీ ఏర్పాటు చేశాక ఇక్కడున్న సమస్యలు పరిష్క రించడానికి ఐక్య కార్యాచరణ ఎలా రూపొందిస్తారని ప్రశ్నించారు. కాబట్టి ప్రజాసంఘాల జేఏసీలు ఎక్కడైనా ఉంటాయి తప్ప రాజకీయ పార్టీల జేఏసీ ఎక్కడ ఉండదన్నారు. అందుకోసం ప్రజా సంఘాలుగా ,ఉద్యోగ సంఘాలుగా చేసి ఏర్పాటు చేసి రాజకీయాలకు అతీతంగా అందర్నీ ఐక్యం చేసి పోరాడాలి తప్ప రాజకీయ జేఏసీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామంటే అది కుదరని పని అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల వైఖరులు భిన్నంగా ఉన్న పరిస్థితుల్లో ఆ రాజకీయ పార్టీల్లో ఉన్న నాయకులు, ఆ రాజకీయ పార్టీ యొక్క సిద్ధాంతాలను, ఆచరణలను ముందుకు తీసుకెళ్లాలనుకుంటారు తప్ప ఇంకో రాజకీయ పార్టీ యొక్క విధానాన్ని ప్రోత్సహించే పరిస్థితులో ఇంకొక రాజకీయ పార్టీ ఉండదన్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన రాజకీయ పార్టీలో ఉద్యోగస్తులు, రాజకీయ పార్టీ జేఏసీకి నడిపించే సలహా దారులుగా ఎలా ఉండగలుగుతారని? వాళ్ల పై రేపు రాజకీయ ఒత్తిడి రాదని హామీ ఏమైనా ఉందా అన్నారు. ఏదైనా ఉంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజల్ని ఐక్యం చేసి అంతర్గతంగా రాజకీయాలకు అతీతంగా పోరాడాలి తప్ప రాజకీయంగా జెఏసి ఏర్పాటుచెయ్యటం వల్ల ఉపయోగం ఉండదని అభిప్రా యం వ్యక్తం చేశారు. ఏర్పాటు చేసిన జేఏసీ లో సిపిఎం పార్టీగా ఎవరు పాల్గొలేదని ఈ రాజకీయ పార్టీల జేఏసీకి సిపిఎం వ్యతిరేకిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు

## జ్వరంతో పోరాడి ఓడిన ఆదివాసి ముద్దుబిడ్డ

### సుబ్బారావు మరణంతో మేదూరులో విషాదఛాయలు

**విశాలాంధ్ర-చింతపల్లి:** గడచిన వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గెమ్మెల సుబ్బారావు పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయాడు. కుటుంబ సభ్యులు, మేదూరు గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ మేదూరు గ్రామానికి చెందిన గెమ్మెల సుబ్బారావు (30) విపరీతమైన జ్వరంతో బాధపడుతూ విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో గడచిన నాలుగు రోజులుగా వైద్య సేవలు పొందినప్పటికీ పరిస్థితి విషమించి శనివారం ఉదయం మృత్యువాత పడ్డాడు.నిరుపేద కుటుంబంలో పుట్టిన సుబ్బారావు డిగ్రీ విద్యను అభ్యసించాడు. ఆయన మరణ వార్త తెలుసుకున్న చింతపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు మేదూరు గ్రామం వెళ్లి సుబ్బారావు పార్థివదేహానికి నివాళులు అర్పించారు. స్వగ్రామమైన మేదూరు గ్రామంలో కుటుంబ సభ్యులు, అభిమానులు బంధుమిత్రుల అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోర్ర ప్రసాదు, మాజీ సర్పంచ్ మర్రి బాబురావు. గేమ్మెలి. చిన్నయ్య, మువ్వల కృష్ణయ్య. అధిక సంఖ్యలో మేదూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గురుకులంలో ఆహారం రుచిగా లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం

**విశాలాంధ్ర- పార్వతీపురం:** మండలం లోని జోగింపేటలో గల అంబేద్కర్ గురు కుల పాఠ శాలలో విద్యార్థుల కు నిర్వాహకులు పెడుతున్న ఆహారం సరిగా లేకపోవడం పట్ల ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గురుకులంలో పర్యటించిన ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆహారం రుచిగా లేకపోవడం నాణ్యత కొరవడం పట్ల, అన్నంలో పురుగులు ఉండటంతో నిర్వాహకులపై మండిపడ్డారు. ఇలాంటి ఆహారాన్ని మీ ఇంట్లో తింటారా అని నిలదీశారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గురుకులం ఆట స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడ పిచ్చిమొక్కలు వెలిసి గోతులు మయంగా ఉండటంతో ఆవేదన వెలిబుచ్చారు. వెంటనే జెసిబిని రప్పించి ఆగమేఘాలపై ఆటస్థలాన్ని బాగు చేయించారు. ఆట స్తలంపై ఎమ్మెల్యే స్పందించిన తీరు పట్ల అంబేద్కర్ గురుకుల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.